01ATP21.qxd:01ATP21.qxd 01/01/01 6:21 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 22 ఆగస్టు 2022 పేజీలు : 04

# ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-త్వరలోనే ఉపాధ్యాయ, పెన్షనర్ల భవన నిర్మాణాలు పూర్తి : మంత్రి ఉషశ్రీచరణ్**



ఎన్‌జిఓ హోం ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్

**కళ్యాణదుర్గం, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆశయాలను నెరవేరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ప్రభుత్వ అధికారులు కృషి అభినందనీయమని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తోందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ అసుపత్రి అవరణలో నూతనంగా నిరి ్మంచిన ఎన్‌జిఓ హోంను అదివారం మంత్రి ఉషశ్రీచరణ్ ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి భవన నిర్మాణ సారధ్యకమిటీ చైర్మన్, రాష్ట్ర ఎన్‌జిఓ ఉపాధ్యక్షులు జె.మాధవ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు భండి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి,ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డిలు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంభాలు క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని, వారి సంక్షేమం కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాను హామీ ఇచ్చినట్లుగా అసంపూర్తిగా ఉన్న ఉపాధ్యాయ భవనం, పెన్షనర్ల భవన నిర్మాణాలను కూడా ప్రభుత్వం తరపున త్వరలోనే పూర్తి చేస్తామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు మాధవ మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్‌జిఓ భవన



మంత్రిని సన్మానిస్తున్న రాష్ట్ర ఎన్‌జిఓ నాయకులు

నిర్మాణానికి స్థల సేకరణ; నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో మంత్రి ఉషశ్రీచరణ్ ఎంతో సహకరించారన్నారు. అంతేకాకుండా తాలూకా, జిల్లా ,రాష్ట్ర ఎన్‌జిఎ సంఘ నాయకులు తోడ్పాటుతో పాటు దాతలు కూడా సహకరించడంతో సుమారు 30లక్షల వ్యయంతో ఎన్‌జిఓ భవనాన్ని పూర్తీ చేయగలిగామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి శివారెడ్డిలు మాట్లాడుతూ తాలూకా ఎన్‌జిఓ భవనాన్ని త్వరితగతిన పూర్తీ చేసిన కార్యవర్గాన్ని వారు అభినందించారు. ఉద్యోగులకు రావాల్సిన రాయితీల విషయంలో రాజీలేని పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, జిపిఎఫ్ సరెండర్ లీవు విడుదల చేయించేందుకు ప్రభుత్వంలో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. అలాగే వార్డు, గ్రామ సచివాలయాల ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, కళ్యాణదుర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, జిల్లా ఎపిఎన్‌జిఓ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ట్రెజరీ ఉద్యోగుల సంఘం నాయకులు చల్లా కిశోర్‌కుమార్, మున్సిపల్ వైఎస్ చైర్మన్లు జయం ఫణీంద్ర, తిమ్మప్ప, కళ్యాణదుర్గం ఎపి ఎన్‌జిఓ సంఘం నాయకులు చెన్నారెడ్డి, హరిప్రసాద్, వెంకటరమణ;కుళ్లాయిస్వామి, రాయలసీమ జిల్లాల నుండి వచ్చిన ఎన్‌జిఓ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్కూల్స్ విలీనం సరే...మరీ అదనపు సిబ్బందేరీ...!

**- అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉద్యోగులపై తీవ్ర పని ఒత్తిడి**

**- లబోదిబోమంటున్న ఉద్యోగులు**

**- ఏమి చేయలేని స్థితిలో జిల్లా విద్యాశాఖ అధికారి**



అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

మున్సిపల్ స్కూల్స్‌ను విద్యాశాఖలోకి విలీనం చేయడం మంచిదే. కానీ ఆ స్కూల్స్ టీచర్ల సర్వీసు మ్యాటర్, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి విద్యాశాఖలో అదనపు సిబ్బందిని నియామించలేదు. దీంతో ఉన్న ఉద్యోగులపై తీవ్ర పని ఒత్తిడి పెరగడంతో ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్స్ దాదాపు మూడు వేలకు పైగా వున్నాయి. ఇందులో దాదాపు 18 వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వీరందరి సర్వీసు మ్యాటర్, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లాంటి విధులు అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచే కొనసాగుతున్నాయి. ఇక్కడ ఒక డీఈవో, ఇద్దరు ఏడీలు, ముగ్గురు సూపరిండెంటెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర అన్ని విభాగాల సిబ్బంది మొత్తం ఉద్యోగులు దాదాపు 50 మందికి పైగా వున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాలోనే మరొక జిల్లాగా శ్రీ సత్యసాయి జిల్లాను ఏర్పాటు చేస్తూ అన్ని ప్రభుత్వ శాఖలల్లోని దాదాపు సగం మంది ఉద్యోగులను నూతన జిల్లాకు బదిలీ చేశారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి కూడా దాదాపు సగం మంది ఉద్యోగులు నూతన జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అయితే టీచర్లతో పాటు విద్యాశాఖ ఉద్యోగులు బదిలీలు, పదోన్నతులు, క్రమ శిక్షణ చర్యలు తీసుకోనే అధికారం అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికే అప్పగించారు. దీంతో ప్రస్తుతం ఉన్న దాదాపు సగం మంది ఉద్యోగులు 18 వేల మంది 18 వేల మంది టీచర్లతో పాటు వందలాది మంది విద్యాశాఖ నాన్ టీచింగ్ ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ చర్యలు తీసుకోనే విధులను నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉద్యోగులు పని ఒత్తిడితో సతమతం అవుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపల్ స్కూల్స్‌ను విద్యాశాఖలోకి విలీనం చేస్తూ జూన్ 24న జీవో నెం:84ను విడుదల చేసింది. ఆ జీవో ప్రకారంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మరో ఆరు మున్సిపల్టీల్లోని దాదాపు 250 పాఠశాలల్లోని దాదాపు 3 వేల మంది టీచర్ల సర్వీసు మ్యాటర్, బదిలీలు, కౌన్సిలింగ్, క్రమ శిక్షణ చర్యలు తీసుకోనే అధికారం అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికే వచ్చింది. అందులో భాగంగా మున్సిపల్ టీచర్ల ఎస్‌ఆర్‌లను ఎంఈవోలకు అప్పగించారు. మున్సిపల్ స్కూల్స్ టీచర్లకు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక విభాగం ఉండేది. కానీ మున్సిపల్ స్కూల్ విద్యాశాఖలోకి విలీనం అయిన తర్వాత అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి, ఆయా ఎంఈవో కార్యాలయానికి ఎలాంటి అదనపు సిబ్బందిని నియామించకపోవడంతో ఉన్న సిబ్బందిపై తీవ్ర పని ఒత్తిడి పెరగడంతో మానసికంగా ఆందోళన చెందుతున్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక కొందరు విద్యాశాఖ నాన్ టీచింగ్ ఉద్యోగులు దీర్ఘ కాలిక సెలవుల్లో వెళ్ళడం, వీఆర్ఎస్ తీసుకోనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ సమస్యను ఇటు డీఈవో దృష్టికి తీసుకెళ్ళినా ఆయన కూడా ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలిసింది. ఆఖరికి జిల్లా విద్యాశాఖ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు కూడా ఈ సమస్యపై ఇప్పటి వరకు స్పందించకపోవడం గమనార్హం. కనీసం ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉమ్మడి జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియామించడానికి చర్యలు తీసుకోని, తమపై పని ఒత్తిడి తగ్గించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే ప్రభుత్వం దీనిపై ఏ విధంగా స్పందిస్తుందన్నది వేచి చూడాల్సిందే.



GOVERNMENT OF ANDHRA PRADESH
SCHOOL EDUCATION DEPARTMENT

Memo.No. ESE02-13/26/2022-EST 3-CSE-Part(1) Dated:07/07/2022

Sub: School Education – Particulars of Municipal Schools and Teachers who came under the control of School Education Department – Information called for – Regarding.

Ref:
1. G.O.Ms.No.84, Municipal Administration and Urban Development (D1) Dept., Dated: 24.06.2022.
2. This office Proceedings Rc.No.ESE02-13/26/2022-EST 3-CSE, Dated: 25.06.2022.
3. Circular Roc.No.21022/3/2022/E1, dated: 30.06.2022 of the Commissioner& Director of Municipal Administration, A.P., Vaddeswaram.
4. Lr.Roc.No.MAO02-21030/20/2019-FC, dated: 06.2022 of the Commissioner & Director of Municipal Administration, A.P., Vaddeswaram.

*****

The attention of all the District Educational Officers in the state are invited to the references read above and they are requested to furnish the particulars of Municipal Schools and Teachers who came under the control of School Education Department in prescribed proforma-I & II on or before 11.07.2022 for taking further course of action.

This should be treated as MOST URGENT.

Encls: Proforma-I & II.

Muvva Ramalingam,
JOINT DIRECTOR (Services),
O/o Commissioner of School Education,
A.P., Ibrahimpatnam, Amaravati.

To
All the District Educational Officers in the state.
Copy to:
All the Regional Joint Directors of School Education in the state.
CSE Peshi.

మున్సిపల్ స్కూల్స్, టీచర్లను విద్యాశాఖలోకి విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో

# మహానేత వైఎస్ఆర్ స్ఫూర్తితో నేడు ప్రజా సంక్షేమ పాలన

**- కేంద్రం అప్పులపై ప్రతిపక్ష నేతలు మాట్లాడరా..**

**- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత**



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో**

మహానేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాడు అందించిన సుపరిపాలన స్పూర్తితో నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజీవ్‌కాలనీ పంచాయితీలో సర్పంచు ఆశాబితో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇదే సందర్భంలో స్తానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత పాలకులు అభివృద్దిని మాటలకే పరిమితం చేస్తే నేడు చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. అందులో భాగంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీని నగరానికి ధీటుగా అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాడు ఓట్ల కోసం నామ మాత్రపు నిధులను కేటాయించి రాజీవ్ కాలనీ బ్రిడ్జి పనులను పిల్లర్లకే పరిమితం చేస్తే తాము అధికారంలోకిరాగానే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధులను కేటాయించి బ్రిడ్జి నిర్మాణపు పనులనుపూర్తి చేశామన్నారు. అంతేకాకుండా రాజీవ్ కాలనీ పంచాయితీలో రోడ్లు, డ్రైనేజీలు ప్రతి ఇంటి ముంగిట ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో రూ.12కోట్లు నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. పేదలకు మేలు చేయాలన్నదే తమప్రభుత్వ అభిమతమని అందులో భాగంగానే కోవిడ్ వంటి విపత్తులో సైతం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీతోపాటు ఇతర పార్టీలు ఆంధ్రప్రదేశ్ అప్పులు చేస్తున్నారని, మరో శ్రీలంకలా మారుతుందని విమర్శలు చేస్తున్నారని, అయితే కేంద్ర ప్రభుత్వం కూడా మూడేళ్ల పాలనలోనే వేలకోట్లు అప్పులు చేసిందని కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులు ప్రతిపక్ష టీడీపీతోపాటు ఇతర పార్టీలకు కనిపించవా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ధరలు పెరిగాయని ప్రచారంచేస్తున్న ప్రతిపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా పెరిగిన ధరలు వారికి కనిపించవా అని కేవలం ఆంధ్రలా మాత్రమే ధరలు పెరిగాయా అని ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. కేవలం రాజకీయంగా టీడీపీ నేతలకు భవిష్యత్తు లేదన్న బాధ తప్పా బాదుడే బాదుడు రాష్ట్రంలో ప్రజలపై ప్రభుత్వం విధించడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా టీడీపీతోపాటు ప్రతిపక్ష పార్టీలు వాస్తవాలను చెప్పాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలతోపాటు పలువురు వైసీపీనేతలు పాల్గొన్నారు

# లోకేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ

4

# ఆధార్‌కార్డులో ఫోటో మార్చి స్థిరాస్తులను కాజేయాలనుకున్న కుట్ర భగ్నం

**- ముగ్గుర్ని అరెస్టు చేసిన అనంతపురం 3 టౌన్ పోలీసులు**

**అనంతపురం క్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఆధార్‌కార్డులో ఫోటో మార్చి స్థిరాస్తులను కాజేయాలనుకున్న కుట్ర భగ్నం చేసి, వారిని అదుపులోకి తీసుకుని ఆదివారం విలేకర్ల సమావేశంలో సంబంధిత వివరాలను వెల్లడించారు.

**అరెస్టు అయిన నింధితుల వివరాలు**

బత్తలశేఖర్ (42), ఆర్‌కె నగర్, అనంతపురం, అచ్చుకట్ల ఇంతియాజ్(29), కళ్యాణదుర్గం రోడ్డు, అనంతపురం, కర్తనపర్తి సురేష్ (32), రామకృష్ణ కాలనీ, అనంతపురం.

**ఇదివరకే అరెస్టు అయిన అసలు సూత్రదారి :**

ఆధార్‌కార్డు ఫోర్జరీ చేసి కేసులో అసలు సూత్రధారి అంపగాని శ్రీనివాసులు ఈ నెల 12న స్థానిక నాల్గవపట్టణ పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు.

**స్వాధీనంచేసుకున్నవి :**

.ప్రింటర్, స్కానర్, లాప్‌టాప్, ఐరిష్ డివైస్, ఫింగర్ ప్రింట్ స్కానర్, కీబోర్డు, మౌస్, వెబ్ కెమెరా, టేబుల్ ల్యాంప్, మౌస్, జిపిఎస్ రిసివర్, యుఎస్‌బి హబ్

**నేపథ్యం :**

ఇదివరకే అరెస్టు అయిన అసలు సూత్రధారి అంపగాని శ్రీనివాసులు జిల్లాకేంద్రం, పరి ప్రాతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. విలువైన భూములు, స్థలాలు ఉన్న వృద్దులను టార్గెట్ చేసి మోసాలకు ఒడిగట్టాడు. అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ తరహా మోసానికి పాల్పడటంతో కేసు కూడా నమోదు చేశారు. ఇదే తరహాలో స్థానిక త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థిరాస్తులున్న వెంకట సుబ్బన్న ఆస్తి కొట్టేయాలని



నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

కన్నేశారు. సదరు వృద్ధుడి ఆధార్ కార్డులోని ఫోటో స్థానాన హకీం అబ్దుల్ మసూద్ అనే వ్యక్తి ఫోటో మార్చారు. ఇందుకు గాను అనంతపురం మండల తహశీల్దారు ఆఫీసులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఇంతియాజ్, ఆధార్ ఎన్‌-రోల్ సెంటర్‌లో పనిచేస్తున్న సురేష్ ఇందులో సహకరించారు. టీ స్టాల్ యజమాని శేఖర్ ద్వారా హకీం అబ్దుల్ మసూద్‌నుపావులా వాడుకున్నారు.

**అరెస్టు :**

ఈ కేసును వెంటనే త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలు మేరకు అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆదేశాలతో సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సైలు యు.వలీబాషు, సిబ్బంది బృందంగా ఏర్పడి పక్కాగా రాబడిన సమాచారంతో నింధితులను స్తానిక నాల్గవ రోడ్డు ఎక్స్‌టెంక్షన్‌లోనిశాతి నగర్ బోర్డు వద్ద అరెస్టు చేశారు.

# వినాయక చవితి వేడుకలు ప్రారంభం

**- పూజలు చేసి పనులు ప్రారంభించిన నగర మేయర్ మహ్మద్ వసీం**





చవితి వేడుకల సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న మేయర్, తదితరులు

**అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త**

నగరంలో వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి వేడుకలను ఆదివారం నగర మేయర్ మహ్మద్ వసీం పూజలు చేసి పనులు ప్రారంభించారు. వినాయక చౌక్ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్‌లో నిర్వహించే వినాయక చవితి వేడుకల మంటప నిర్మాణం పనులను ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా నగర మేయర్ మహ్మద్ వసీం, గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య కొగటం విజయభాస్కర్‌రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. భారతీయుల అతిముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటన్నారు. ప్రతి ఒక్కరూ ఏ పని మొదలు పెట్టినా మొదట పూజించేది వినాయకుడినేనని, వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గ్ఫొగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండేళ్లపాటు కోవిడ్ మూలంగా అన్ని పండుగలను మనం ఇళ్లల్లోనే జరుపుకున్నామని, వినాయకుని ఆశీస్సులతో నగర ప్రజలకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక ఉత్సవ సమితి వారికి అవసరమైన అన్నిసౌకర్యాలు మా పాలక వర్గం అందిస్తుందని, మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన నిర్వాహకులకు ఈ సందర్భంగా మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గూగూడు మల్లికార్జున, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులు లలిత్‌కుమార్, ఉత్సవ కమిటీ ప్రదాన కార్యదర్శి పరుచూరి రమేష్‌బాబు, కార్యదర్శిలు శ్రీనివాసులు, ప్రమోద్‌కుమార్, మురళీ, సందిప్, కోశాధికారి వేణుగోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

# కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా వ్యాప్తంగా సోమవారం 'స్పందన్న గ్రీవెన్స్‌ను పురస్కరించుకొని ఫిర్యాదులు అందించేందుకు వచ్చే ప్రజలు, ఫిర్యాదులు స్వీకరించడానికి హాజరయ్యే అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తితో పాటు, గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యధాతథంగా స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభిస్తామని, ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందజేయాలని, ఫిర్యాదు దారులు ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా అర్జీతో పాటు జోడించాలని కోరారు.



కలెక్టర్ బసంత్‌కుమార్

## ఈఓఆర్‌డీ జి.దామోదర్‌రెడ్డి డి.హీరేహాల్‌కు బదిలీ?

**-అధికార పార్టీ నేతలతో ఇటీవల ఏర్పడిన విభేదాలే కారణం**

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల ఈఓఆర్‌డీ జి.దామోదర్‌రెడ్డి డి.హీరేహాల్ మండలానికి బదిలీ అయినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఇటీవల ఆయనతో అధికార వైసీపీ నాయకుల మధ్య వివిధ వ్యవహారాల్లో ఏర్పడిన విభేదాల నేపథ్యంలోనే అధికార పార్టీ నాయకుల ఒత్తిడుల మేరకు జిల్లా అధికారులు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దామోదర్‌రెడ్డి గత 2019 జూలై 13న చిత్తూరు జిల్లా నుండి బదిలీపై వచ్చి ఇక్కడ ఈఓఆర్‌డీగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇక్కడ ఈఓఆర్‌డీ బాధ్యతలతోపాటు ఇంచార్జ్ ఎంపీడీఓ బాధ్యతలు కూడా నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా రెండవసారి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీ నాయకులతో విభేదాలు తలెత్తగా ఆయన దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడానికి సిద్ధమయ్యారు. అయితే నాయకులకు, ఈఓఆర్‌డీకు మధ్య సయోధ్య కుదర్చడానికి కూడా అధికారులతోపాటు ముఖ్య నాయకులు చర్చలు జరిపినా ఫలితం లేకపోయిందని సమాచారం. ఈక్రమంలో ఆయన ఎట్టిపరిస్థితుల్లోనూ ఇక్కడ కొనసాగడానికి వీలులేదని నాయకులు పట్టుబట్టడంతో బదిలీపై ఇతర ప్రాంతానికి పంపాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

## పెన్నహోబిళంలో భక్తుల వసతి సముదాయాల నిర్మాణానికి భూమిపూజ

**-దాతల సహకారంతో చర్యలు చేపట్టిన ఆలయ అధికారులు**




భక్తుల వసతి సముదాయాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి కొలువైన పెన్నహోబిళ క్షేత్రంలో భక్తుల వసతి సముదాయాల నిర్మాణానికి అధికారులు, ధర్మకర్తల మండలి చర్యలు చేపట్టింది. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని హంగులతో కూడిన వసతి సముదాయాలను నిర్మించడంలో భాగంగా దాత ధర్మవరానికి చెందిన రాజశేఖర్ దంపతుల సమక్షంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకొని డ్వామా గెస్ట్‌హౌస్ పక్కన (ఇదివరకు పూలతోటకు కేటాయించిన భూమిలో) ఖాళీ స్థలంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ బృందం భూమిపూజ నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కసాపురం నెట్టికంటి శ్రీ ఆంజినేయస్వామి ఆలయంవద్ద ఉన్నట్టు ఒకే చోట ఒకే తరహాలో వసతి సముదాయాలను కేవలం దాతల సహకారంతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు పునః ప్రారంభమైన నీటి పంపింగ్

**- హెచ్ఎల్‌సీ కాలువ నుండి 5 మోటార్లతో మొదలైన ప్రక్రియ**

**- మరొకవైపు కొనసాగుతున్న ట్యాంకులకు మరమ్మతులు**



చెరువుల్లోకి హెచ్ఎల్‌సీ నీటిని పంప్ చేస్తున్న దృశ్యాలు

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఉరవకొండ పట్టణంతోపాటు మరో 7 గ్రామాలకు తాగునీటిని అందించడానికి నిర్ధేశించిన నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ క్రిందగల సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ ప్రక్రియ ఆదివారం పునః ప్రారంభమైంది. హెచ్ఎల్‌సీ కాలువకు గతనెల 12వ తేదీన కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయం నుండి నీటి విడుదల జరుగగా నీరు 17న నింబగల్లు హెచ్ఎల్‌సీ హెడ్‌కు చేరిన విషయం తెలిసిందే. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు 40హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారుతో 2వ ట్యాంకులోకి నీటి పంపింగ్‌ను మొదలు పెట్టగా ట్యాంకులో లీకేజీలు ఏర్పడటం, ఈనెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు పంప్‌హౌస్ నీట మునిగిపోవడంతో పంపింగ్ ప్రక్రియ ఆగిపోయింది. ఈక్రమంలో ఎస్ఎస్ ట్యాంకుల మరమ్మతులు ప్రారంభంకాగా ఒకవైపు మరమ్మతులు కొనసాగుతుండగానే ఆదివారంనుండి 5 మోటార్లు 30 హెచ్‌పీ సామర్థ్యంగల 3మోటార్లు, 40హెచ్‌పీ సామర్థ్యంగల ఒకమోటారు, 25హెచ్‌పీ సామర్థ్యం గల మరొక మోటారుతో నీటి పంపింగ్ చేపట్టారు. నీటి పంపింగ్‌కు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నిరంతరాయంగా పంపింగ్ కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకొని ట్యాంకులను పూర్తిగా నింపుకోవాల్సి ఉంది.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా సీడ్ జొన్నలు కొనగోలు చేయాలి

**-ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు బాలరంగయ్య, రంగారెడ్డి**



విలేఖరులతో మాట్లాడుతున్న ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు బాలరంగయ్య, రంగారెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రైతులు పండించిన సీడ్ జొన్నలను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు బాలరంగయ్య, రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. విడపనకల్లు మండలంలో రైతులు పెద్దఎత్తున సీడ్ జొన్నలను పండించారని గత ఏడాది కేవలం ఒక్క హావళిగి గ్రామంలోనే 2వేల ఎకరాలకుపైగా 300 మంది రైతులు వివిధ కంపెనీల నుండి సీడ్ జొన్నలను తీసుకొచ్చి సాగుచేసి పండించారన్నారు. అయితే రైతులకు సీడ్ జొన్న విత్తనాలను అందించిన ఏ ఒక్క కంపెనీ కూడా పండిన పంటను కొనగోలు చేయకపోవడంతో రైతుల వద్ద క్వింటాళ్ల కొద్ది సీడ్ జొన్నలు మిగిలిపోయాయన్నారు. పంట పెట్టడానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట అమ్ముడుపోక నేడు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి జిల్లా కలెక్టర్ తక్షణ ం స్పందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా సీడ్ జొన్నలు కొనగోలు చేయాలని వ్యవసాయశాఖకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## సచివాలయ ఉద్యోగులు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**బ్రహ్మసముద్రం ఆగస్ట 21 ప్రభాతవార్త, :** మండలంలోవున్న యూనియన్ బ్యాంక్‌లో సచివాలయ ఉద్యోగులు శలరీ అకౌట్ ఓపెన్ చేసుకోవాలని మేనేజర్ రాజేంద్ర ప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. యూనియన్ బ్యాంక్‌లో అకౌంట్ ఓపెన్ చేసుకోవడంవలన వ్యక్తిగత లోన్ సదుపాయం కల్పిస్తామని కుటుంబసభ్యులకు అనేక సదుపాయాలు ఇన్సూరెన్స్ సదుపాయంకలదని ఈ అవకాశాన్ని ప్రతిఒక్క సచివాలయ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మీకు అవసరమైన సమాచారంకోసం చరవాణి 9703872877కు కాల్‌చేసినా తమేసంప్రదిస్తామని తెలిపారు.

## వైభవంగా శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణోత్సవం

**-మేళతాళాల నడుమ కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి గంగనీటి ఊరేగింపు -స్వామివారు, అమ్మవారి మూలవిరాట్‌లకు రుద్రాభిషేకాలు, భక్తులకు అన్నదానం**



శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్యేకాలంకరణలో శ్రీ వీరభద్రస్వామి మూలవిరాట్

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోగల శ్రీ పేట వీరభద్రస్వామి ఆలయ 12వ వార్షికోత్సవంలో భాగంగా స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం శ్రావణ బహుళ దశమి ఆదివారం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఉదయం శ్రీశైల వీరశైవ వేద పాఠశాల అర్చకులు శంకరయ్యస్వామి ఆధ్వర్యంలో శ్రీ వీరభద్రస్వామి, శ్రీ భద్రకాళీ అమ్మవార్లకు రుద్రాభిషేకాలు కొనసాగగా స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంవద్ద నుండి మేళతాళాల మధ్య స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులతోపాటు గంగనీటిని ఊరేగింపుగా ఆలయానికి చేర్చారు. అనంతరం ప్రధానాలయంలోని కళ్యాణ వేదికలో వీరభద్రస్వామి తరపున కందూరు జగదీష్, లలిత దంపతులు, భద్రకాళీ అమ్మవారి తరుపున బుశెట్టి తిప్పయ్య గుప్త, జ్యోతి దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది. భక్తులు కళ్యాణోత్సవ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరుకాగా మధ్యాన్నం వారికి అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ దండా కేశన్న, అధ్యక్షులు గుడి బండయ్య, బుశెట్టి విశ్వనాధ్, గౌరవాధ్యక్షులు గణపా శంకరయ్య, బుశెట్టి ఉదయ్ భాస్కర్, ఉపాధ్యక్షులు బుశెట్టి వీరేంద్రకుమార్, కందుకూరు జగదీష్, కార్యదర్శులు యెత్తినెట్టి జగన్నాధ్, పాలేటి శేఖర్ ఆచారి, ఉప కార్యదర్శులు కె.యం.విశ్వేశ్వరబాబు, పాలేటి శేఖర్, కోశాధికారి కందూరి హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బెళగళప్పస్వామికి ప్రత్యేక పూజలు



**బెళుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త :** శ్రావణమాసం చివరి ఆదివారం రోజున కురుబ కులస్థులు బెళగళప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు శివలింగ మాట్లాడుతూ ఊరిమధ్యలో వెలసిన స్వామివారిని రాతికట్టడంతో అద్భుతంగా దేవాలయాన్ని కటి ్ంచారని, అందుకు కురుబ కులస్థులు స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో జాగ్రత్తలు వహించండి



ఎస్ఐ నరసింహుడు

**బుక్కపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఈ నెల 31వ తేది నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలలో ఉత్సవ కమిటీ సభ్యులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని బుక్కపట్నం ఎస్ఐ నరసింహుడు సూచించా రు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంటపాలను ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు, డిజె, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు చేయడం, రంగులు చల్లడం, మందుగుండు సామాగ్రితో బాణాసంచా పేల్చడం వంటివి చేయరాదన్నారు. పందిళ్ళ వద్ద, ఊరేగింపు సమయంలో అసభ్య నాట్యప్రదర్శనలు, అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్యప్రదర్శనలు జగరకుండా, మద్యం లేదే మత్తు పదార్థాలు సేవించిన వారు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశించారన్నారు. పెట్రోలింగ్ చేయడంతో పాటు గణేష్ విగ్రహాల భద్రత దృష్ట్యా ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్లు విగ్రహాల వద్ద నిద్రించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే నిమజ్జనం జరిగే ప్రదేశాలలో విద్యుత్, వైద్య అధికారుల సమన్వయంతో పాటు నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్ళు, మంటలు ఆర్పే వస్తువులను తదితరాలు సిద్ధం చేసుకునేందుకు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



మాజీ ఎమ్మెల్సీకి సన్మానం దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మండల పరిధి లోని కనకనపల్లి గ్రామం నందు తెలుగుయువత నాయకుడు తారక్ మంజు ఇంట్లో జరిగిన శ్రీమంతం కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశంపార్టీనాయకులు రామకృష్ణ, ఈరన్న, కుమార్, గంగాధర్ లతోపాటు బేగార్లపల్లిరవి, తిమ్మరాజులు పాల్గొన్నారు. విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు తారక్ మంజు కుటుంబ సభ్యులు సన్మానం చేశారు.

## ఘనంగా జలధి మహోత్సవం

**కొత్తచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త**



పుర వీధుల గుండా పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన కొత్తచెరువులో ఆదివారం ఇసుక వంక వీధి, మేదరవీధి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొండ క్రింద ప్రాంతాల్లోని పీర్ల చావిడుల యందు జలధి మహోత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని చిన్నరాజుపల్లి, సాయినగర్ తదితర ప్రాంతాలలో వివిధ రకాల పీర్లను దాదాపు వారం రోజుల పాటు ప్రతిష్టించి చిన్నసరిగెత్తు, పెద్ద సరిగెత్తు ఉత్సవాలు, శనివారం రాత్రి పాలకాలు ఉత్సవం నిర్వహించి, చివరి రోజైన ఆదివారం జలధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు కేరింతలు కొడుతూ అగ్నిగుండం చుట్టూ అలావుతొక్కుతూ ఉత్సాహ భరింతంగా పండుగ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పీర్లను ఎత్తుకొని అగ్నిగుండ ప్రవేశం నిర్వహించగా, పలువురు కులమతాలకు అతీతంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మొక్కుబడులు సమర్పించుకున్నారు. అనంతరం పుర వీధుల గుండా పీర్లను డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి జలధి మహోత్సవంను పూర్తీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.ఎం.లింగన్న తమ సిబ్బందితో గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉంతకల్లు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**- డా.తహారున్నీసా**



రోగుల నుంచి రక్త నమూనాలు స్వీకరిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధి లోని ఉంతకల్లు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డా.తహారున్నీసా తెలిపరాఉ. ఆమె అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. గ్రామంలో కొంత మందికి జ్వరాలు, ఒంటి నొప్పులు ఉన్నాయని గ్రామ సర్పంచు ముక్కన్న గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిచాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచు విజ్ఞప్తి మేరకు ఆదివారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, 200 మందికి రక్తనమూనాలు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సంబంధిత వ్యాధులకు మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సచివాలయ ఎఎన్ఎం మెహరున్నీసా, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, ఎంపిహెచ్ఎఫ్ రుక్మిణి, ఎంఎల్‌హెచ్‌పి ఆకాష్, వన్నూరమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం



ఉదయం 40 అడుగుల రథోత్సవం

**బొమ్మనహాళ్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్రపుణ్యక్షేత్రమైన ఆంజినేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాసం పురస్కరించుకుని ఆఖరి శనివారం అనంతరం ఆదివారం రథోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. గత నాలుగు శనివారాల నుంచి శ్రావణమాసం స్వామివారికిప్రత్యేక పూజలు నిర్వహించి, ఆనవాయితీ ప్రకారం ఆదివారం ఉదయం స్వామివారి ప్రతిమను 40అడుగులరథోత్సవంపై ఆశీనులను గావించి గ్రామ పురవీదుల గుండా మేళ తాళాలతో, బాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి నట్లు ఆలయ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. స్వామివారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమాలు నిర్వహించి రథోత్సవాన్ని నిర్వహజంచడం జరిగిందని, ఆలయ అర్చకులు అనీల్ స్వామి తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం, ప్రత్యేక దర్శనం, సర్వదర్శనం, తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు. రాయదుర్గం రూరల్‌సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో కణేకల్లు, బొమ్మనహాళ్, హిరేహాళ్ పోలీసు సిబ్బందిపాల్గొని రథోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించామని ఎస్ఐ శివ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక బ్రహ్మోత్సవం శ్రీరామనామం జపిస్తూ గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.



బ్రహ్మరథోత్సవం

## అక్కడ హెచ్చరిక బోర్డులేదు.. అదే ప్రమాదానికి హేతువు

**అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలో 544 హైవే రోడ్డు నిర్మాణం జరిగింది. అమరావతి-శిర వయా కొడికొండ, మడకశిర, రొళ్ల, అగళి మీదుగా ఆ రోడ్డు శిరకు చేరుతుంది. కర్ణాటక సరిహద్దుప్రాంత రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు కానీ పి.బ్యాడిగెర నుంచి మడకశిర వరకు దాదాపుగా ఆ రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. మండల కేంద్రంలో అగళి ప్రాథమిక ఆసుపత్రి సమీపంలో ఒక రోడ్డు అగళిటౌన్ నుంచి నర్సాంబుది మీదుగా రొళ్లకు చేరుతుంది. ఆరోడ్డుకు అడ్డంగానే హైవే రోడ్డు నిర్మాణం జరిగింది. హైవే రోడ్డులో అప్పుడే ప్రయాణాలు జరుగుతున్నాయి. హైవే రోడ్డు నుంచి వచ్చే వాహన చోదకులు ఎక్కువ వేగంగా వాహనాలను నడుపుతున్నారు. టౌన్ నుంచి హైవే రోడ్డు మీదుగా అడ్డంగా వెళ్లే వాహనాలకు ఇబ్బంది కరంగా మారింది. ముఖ్యంగా అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు కానీ, బైపాస్ నిర్మాణాలు కానీ , ప్లైఓవర్‌లాంటివి ఏర్పాటు చేయక పోవడంతో అది ప్రమాద జోన్‌గా మారింది. ఇప్పటికే ఐదారు ప్రమాదాలు అక్కడ జరిగాయి. నిన్నటి రోజు కూడా అటు నుంచి వస్తున్న కారుకు, ఇటు నుంచి వస్తున్న కారు ఢీ కొన్నాయి. పెద్ద ప్రమాదం తప్పింది. గత మూడు నెలల క్రితం అదే హైవే రోడ్డులో రామణపల్లికి చెందిన వ్యక్తి ప్రమాదానికి గురై మృతి చెందారు. హైవే రోడ్డు నిర్మించారుకానీ అక్కడ హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తే అటు నుంచి, ఇటు నుంచి వచ్చే వాహన చోదకులకు సమాచారం తెలుస్తుంది.


## చిన్నారి వైద్యానికి డాక్టర్ ప్రసాద్ చేయూత



డాక్టర్ ప్రసాద్

**హిందూపురం టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ బెంగుళూరు రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చాందిని అనే చిన్నారి వైద్యానికి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రసాద్ 10 వేల రూపాయలను చిన్నారి తండ్రి అకౌంట్‌కు బదిలీ చేసి తనవంతు చేయూతనందించారు. సోమందేపల్లి సాయినగర్‌కు చెందిన సోమశేఖర్ దంపతుల కుమార్తె చాందిని 15 రోజుల క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక ఆసుపత్రుల్లో వైద్యం చేయించినప్పటికి నయం కాకపోవడంతో బెంగుళూరుకు తరలించారు. బెంగుళూరులోని రెయిన్‌బో ఆసుపత్రిలో చిన్నారికి రక్తం చెడిపోయి కిడ్నీలు ఇన్‌ఫెక్షన్ అయ్యాయని చికిత్సకు దాదాపు 6 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. చిన్నారి తండ్రి ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని సోషియల్ మీడియా ద్వారా తెలుసుకున్న డాక్టర్ ప్రసాద్‌తో పాటు పలువురు చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థి క చేయూత నందించారు.

## మొహార్రం పండుగను ప్రశాంతంగా జరుపకోండి



ప్రజలకు సూచనలిస్తున్న సిఐ జయనాయక్

**బుక్కపట్నం రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మొహర్రం పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దని పుట్టపర్తిరూరల్ సిఐ జయనాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిదిలోని పాముదుర్తి గ్రామంలో పీర్లపండుగ నిర్వహించుకుంటున్న ప్రాంతంలో పర్యటించి ప్రజలకు పలుసూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా పండుగ వాతావరణంలో ఎలాంటి గొడవలకు పాల్పడరాదని, ఒక వేళ గొడవలు పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, రాబోవు రోజుల్లో ఇలాంటి పండుగలు నిర్వహించుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరగదన్నారు. అలావు తొక్కే సమయంలో చిన్న పిల్లలు గుండం వద్దకు రాకుండా చూసుకోవాలని, మద్యం సేవించిన వారు అగ్నిగుండం దరిదాపులకు రాకూడదని హెచ్చరించారు. అదే విధంగా గ్రామంలో జూదం, మట్కా, లిక్కర్ అమ్మడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అప్పరాశ్చెరువులో ముగిసిన పీర్లపండగ



గ్రామంలో ఊరేగుతున్న పీర్లు

**బత్తలపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలో సమస్యాత్మక గ్రామమైన అప్పరాశ్చెరువు గ్రామంలో పీర్లపండగ ఆదివారంతో ముగిసింది. మొహరం ఉత్సవాలలో భాగంగా గ్రామంలో పీర్లపండగను పోలీసుల పహారాలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో పీర్లు శనివారం ఏటికి పోగా అప్పరాశ్చెరువులో మాత్రం ఆదివారంతో ఏటికి వెళ్లాయి. ముజావర్లు పీర్లస్వాములకు ప్రత్యేక పాతేహాల్ నిర్వహించారు. గ్రామంలోని వీధులలో పీర్లస్వాములను ఊరేగించారు. అనంతరం ఏటికి సాగనంపారు. ఎస్ఐ శ్రీహర్ష తమసిబ్బందితో ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## అసైన్డు భూములను క్రమబద్ధీకరించుకోండి

**బత్తలపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ భూములలో సాగులో వున్న రైతులు వారి భూములను క్రమబద్ధీకరించుకోవాలని తహాశీల్దార్ యుగేశ్వరీదేవి పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో అసైన్డు భూములు క్రమబద్ధీకరించుకు నేందుకు అసైన్‌మెంటు కమిటీని ఏర్పాటు చేస్తోందన్నారు. గడచిన నాలుగు, ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో సాగులో వుండి పట్టాలు పొందని రైతులకు ఈ అవకాశం ఎంతో మేలుచేస్తుందన్నారు. సాగులో ఉన్న భూములకు మాత్రమే పట్టాలు పొందాలి గాని ఇతర రైతుల సాగులో వున్న, వారి భూమి పక్కన వున్న భూములకు ధరఖాస్తు చేసుకోవద్దన్నారు. అర్హులైన రైతులు సచివాలయంలో గాని, తహాశీల్దార్ కార్యాలయంలో గాని ధరఖాస్తు చేసుకుంటే అసైన్‌మెంటు కమిటీలో అట్టి వాటిని పరిశీలించి ఆమోదం తెలుపుతారన్నారు. ఆమోదంపొందిన భూములకు ప్రభుత్వంనుండి పట్టాలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రామాపురంలో బంగారం చోరీ

**బత్తలపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని రామాపురం గ్రామంలో రెండుతులాల బంగారంచోరీ జరిగినట్లు బాధితుడు వాపోయాడు. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన కప్పల కులశేఖర్ బంధువుల ఇంటిలో జరిగే వివాహానికి శనివారం కుటుంభం మెత్తం ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఆదివారం ఇంటికి వచ్చి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటితాళాలు పగులగొట్టి వుండడంతో అనూనం వచ్చి లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రెండుతులాల జుంకీలు, ఉంగరం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాధు చేసినట్లు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## లేపాక్షి హాబ్ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

**- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు జెఎస్‌పి నాయకుల వినతి**

**చిలమత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** లేపాక్షి హాబ్ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చిలమత్తూరు జెఎస్‌పి నాయకులు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు వినతిపత్రం అందచేశారు. తిరుపతిలో జరిగిన జనవాణి కార్య క్రమంలో చిలమత్తూరు మండల సమస్యలపై, లేపాక్షి నాలెడ్జ్ హాబ్ సెజ్ భూముల సమస్యలు, అక్కడ నిరుపయోగంగా వున్న భూములు, నిరుద్యోగసమస్య, మధ్యలోపట్టా భూములు వున్న రైతులు ఎదురుకుంటున్న సమస్యలు, రొద్దంవారిపల్లి గ్రామానికిచెందిన 14మంది రైతులకు వ్యవసాయ బోరుబావులకు సంబంధించిన 9 ట్రాన్స్‌ఫ్మార్లర్లు ఇవ్వాల్సి వుండగా విద్యుత్ కనెక్షన్ కోసం 18 నెలల నుండి ఎదురుచూస్తున్నా కేవలం ఇద్దరికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని, మిగిలిన రైతులకు ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం మంజూరు చేయకుండా రైతులను ట్రాన్స్‌కో కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు అర్జీరూపంలో ఫిర్యాదుచేశారు. అనంతరం తమ్మినాయనపల్లి గ్రామానికి గల రోడ్డు సమస్య గురించి అర్జీ రూపంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎవి రమణ, మండల అధ్యక్షులు చిన్నాప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు టి.ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటాద్రి, మండల కార్యదర్శి ఎం.కళ్యాణ్, వినోద్, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా రోడ్డు వేస్తే చర్యలు



జెసిబితో చదును చేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** అనుమతి లేకుండా చెరువుల్లో రోడ్డు ఏర్పాటు చేయాలని చూస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఎఇ గౌతమ్ పేర్కొన్నారు. ఈ మేరకు దేమకేతేపల్లి పంచాయతీ కనుమ సమీపాన అటవీభూముల నుండి ఓబుళాపురం దగ్గర గల చెరువు మీదుగా ఓ ప్రైవేటు లేఅవుట్‌కు అక్రమంగా జెసిబిల సాయంతో రోడ్డు వేస్తున్నారని కొంత మంది గ్రామస్తులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో రోడ్డు పనులు చేస్తున్న జెసిబిని అడ్డుకున్నట్లు ఇరిగేషన్ అధికారి గౌతమ్ తెలిపారు. రైతుల భూములకు వెళ్లేందుకు దారిగా కొంతమంది వాదించారని అయితే అలా అయితే అక్కడ ఇబ్బందిగా వున్న రైతులు తప్పనిసరిగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోవాలని అప్పటి వరకు రోడ్డు పనులు చేయరాదని హెచ్చరించారు. అలా చేస్తే జెసిబిని సీజ్ చేయడంతో పాటు పనులు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే కాకుండా అటవీశాఖ భూముల్లో అక్రమంగా రోడ్డు వేస్తున్నట్లు కొంత మంది రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు విచారణ జరిపి అటవీ ప్రాంతాన్ని తమ చెరువును కాపాడాలని పలువురు కోరినట్లు తెలిపారు.

## కుళాయిలకు నీళ్లు రావడంలేదన్నందుకు దళిత కుటుంబంపై దాడి

**-ఒకరికి గాయాలు, దాడికి పాల్పడిన ముగ్గురితోపాటు మరికొంత మందిపై కేసు**



గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హరిజన చిన్న ఎన్నప్ప

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త** కుళాయిలకు నీళ్లు రావడంలేదని ప్రశ్నించినందుకుగాను దళిత కుటుంబంపై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ వర్గీయులు దాడికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ టి.పి.వెంకటస్వామి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...గ్రామానికి చెందిన ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే హరిజన చిన్న ఎన్నప్ప అనే వ్యక్తి ఉదయం గ్రామ సర్పంచ్ సోదరుడైన నాగప్పను మా కాలనీలోని కుళాయిలకు గత 4 నెలల నుండి నీళ్లు రావడంలేదని నిలదీయగా వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈక్రమంలో గ్రామ సర్పంచ్ వీరాంజినేయులు తన సోదరులు మరికొందరితోపాటు మహిళలతో కలిసి సాయంత్రం ఎన్నప్ప ఇంటిపై మూకుమ్మడిగా దాడిచేసి కట్టెలు, రాడ్లతో కొట్టినట్లు బాధితుడు తమకు పిర్యాదు చేశాడన్నారు. దీంతో గాయపడిన ఎన్నప్పను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించి ఆయన పిర్యాదు మేరకు సర్పంచ్ వీరాంజినేయులు, అతని తమ్ముడు నాగప్ప, రామక్రిష్ణ మరి కొందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దాడి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

06ATP13.qxd:06ATP13.qxd 01/01/01 6:24 AM Page 1



# విషాదం నింపిన రోడ్డుప్రమాదం

## - మృతుని భార్య (గర్భిణి), ఒక బాబు - ముత్యాలు భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరాములు





నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత , పూలమాల వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదం మరొక కుటుంబంలో విషాదాన్ని నింపింది. చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లికి చెందిన ముత్యాలప్ప అనంతపురం నుంచి స్వగ్రామమైన ద్యామాజిపల్లికి బైక్‌లో వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వివరాల మేరకు, మృతుడు జిల్లా వినియోగదారుల న్యాయస్థానంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఆఫీస్ సబార్డినేటర్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య, ఒక బాబు, తల్లిదండ్రులు ఉన్నారు. ముత్యాలు భార్య గర్భిణి కావడం, ఆమె రోదిస్తున్న తీరు అందరినీ కంటతడిపెట్టించింది. విషయం తెలుసుకున్న మాజీ మ ంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరాములు ముత్యాలప్ప భౌతికఖాయాన్ని సందర్శించారు. ముత్యాలప్ప ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కాకమునుపు పరిటాల సునీత ఇంటి వద్ద పనిచేసేవాడు. ఇంట్లో కుటుంబ సభ్యుడిలా అందరి నోట ఉండేవాడు. ముత్యాలు మృతదేహాని , భార్య రోదిస్తున్న వైనాన్ని చూపి పరిటాల సునీత కంటతడిపెట్టుకున్నారు. మరోవైపు కంజూమర్ ఫోరమ్ న్యాయమూర్తులైన ఎం.శ్రీలత దంపతులు, కంజూమర్ ఫోరమ్ సభ్యురాలు మేరీ గ్రేసీ, ఇతర కంజూమర్ ఫోరమ్ న్యాయస్థానం సిబ్బంది ముత్యాలు భౌతిక కాయాన్ని అనంతపురం సర్వజన ఆసుపత్రిలో సందర్శించారు. వారి కుటుంబానికి తమ గ్రాఢ సానుభూతి తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ వృద్ధాప్యంలో ఉండటం, భార్య, బాబు ఉండటంతో ముత్యాలు కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు విజ్ఞప్తి చేశారు. ముత్యాలప్ప కుటుంబంలో ఒకరికి ఉదో ్యగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముత్యాలు భౌతిక ఖాయాన్ని సందర్శించేందుకు ఎల్.నారాయణచౌదరి, రంగయ్య, ముత్యాలరెడ్డి, ఓబిలేసు, రామకృష్ణారెడ్డి, అమరేంద్ర, కిష్టప్ప, ఇతర నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# వివాహా వేడుకలు హాజరైన మాజీ మంత్రి పల్లె



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

**కొత్తచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఓ కల్యాణ మండపంలో పుట్టపర్తి రూరల్ మండలం జగరాజుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మురళీ కుమార్తె వివాహానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులుతో పాటు కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాలకు చెందిన తెదేపా నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

**కొల్లాపురమ్మకు ప్రత్యేక పూజలు :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని బిసి కాలనీలో వెలసిన కొల్లాపురమ్మ అమ్మవారికి తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, వలిపి శ్రీనివాసులు, స్థానిక తెదేపా నాయకులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకమాత కొల్లాపురమ్మ ప్రజలందరిని సుభిక్షంగా ఉంచాలని, అమ్మవారి చల్లని దీవెనెలు ప్రతి ఒక్కరిపై ప్రసరింపజేయాలని ఆకాంక్షించారు.



కొల్లాపురమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

# లోకేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

## - తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ



తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ

**పెనుకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

న్యూ ఢిల్లీ పర్యటనలో ఉన్న సవిత నారాలోకేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. టీడీపీ నేతలు, కార్యకర్తల ఇళ్లు, ఆస్తులను విధ్వంసం చేయడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు. పలాసలో భూ కబ్జాను ప్రశ్నించిన లక్ష్మినారాయణ ఇళ్లు కూల్చివేత ప్రయత్నం, ప్రశ్నించే గొంతులను అణచివేయడమే జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ స్వామ్యంగా మార్చారని ఆరోపించారు. రాష్ట్రంలో కొందరు పోలీసులు జగన్‌కు పాలేరులు మాదిరి పనిచేస్తున్నారని విమర్శించారు. కీలు బొమ్మలా మారి పోలీస్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు అన్నారు. నియంతలా వ్యవహరించే జగన్‌రెడ్డికి ప్రజల చేతిలో బడిత పూజ తప్పదని ఆమె జోష్యం చెప్పారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని, లోకేష్ పేరు వింటేనే వైసీపీ నేతలు కలవర పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి దగ్గర్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.


# మోకా అభయ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాగేంద్ర



**బళ్లారి, ఆగస్టు21, ప్రభాతవార్త ;** బళ్లారి రూరల్ క్షేత్రంలోని మోకా గ్రామంలో శ్రీ మరూరు అభయాంజనేయస్వామి దేవాలయాన్ని రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర ఆదివారంనాడు సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామి 7వ సంవత్సరపు హనుమమాల పూర్ణాహుతి, సామూహిక వివాహ కార్యక్రమం జరగగా, నూతన వధూవరులను ఆశీర్వదించారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు సమాజసేవా కార్యక్రమంలో పాల్గొంటుండడం అభినందనీయమని, దేవస్థానం అభివృద్ధికి శక్తివంచన లేకుండా తాను సహకారం అందిస్తానని, సామూహిక వివాహాలు నిర్వహిస్తున్న దేవస్థానం ట్రస్టుకు రూ.50 వేలు విరాళంగా అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంలో గ్రామస్తులు, దేవస్థానం ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా.... 8 ట్రాక్టర్లు సీజ్

**బళ్లారి, ఆగస్టు21, ప్రభాతవార్త ;** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పోలీసులు స్వాధీనపరుచుకున్న ఘటన జిల్లాలోని సిరుగుప్ప తాలుకా కె.సూగూరు గ్రామంలో జరిగింది. సిరుగుప్ప తాలుకాలో ప్రవహిస్తున్న వేదావతి(హగరి) నంది నుంచి అక్రమంగా తవ్వుకున్న ట్రాక్టర్‌లలో రవాణా చేస్తుండడంపై పోలీసులు నిఘా వేసి ఉంచారు. కచ్చితమైన సమాచారం మేరకు దాడి జరిపిన సిరుగుప్ప పోలీసులు ఎనిమిది ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వేదావతి నదిలో నీటిప్రవాహం తగ్గిపోవడంతో అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న ముఠా సభ్యులు రాత్రి సమయాల్లో ఇసుకను తవ్వి ట్రాక్టర్‌లో నింపుకుని తరలించి వ్యాపారం చేసుకుంటున్న అక్రమార్కులపై కొరఢా ఝులిపించిన అధికార యంత్రాంగం పోలీసుల సహకారంతో రంగంలోకి దిగి ట్రాక్టర్‌లను సీజ్ చేశారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దాడి జరిగింది. దాడి సమయంలో పోలీసులను చూడగానే ట్రాక్టర్‌లను వదిలి డ్రైవర్లు పరారయ్యారు. వీరికోసం గాలిస్తున్నట్లు, స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సిరుగుప్ప పోలీసులు తెలిపారు.



ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసినప్పటి దృశ్యం

# పెళ్ళికార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మంత్రి

**బ్రహ్మసముద్రం అగస్ట్ 21 ప్రభాతవార్త,**

మండలానికి చెందిన తలారి శాతకుమార్ (సాక్షి రిపోటర్ బ్రహ్మసముద్రం) బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామం బూదిగుబ్బ అంజినేయస్వామి దేవస్తానంలో జరిగిన పెళ్ళికి ముఖ్యఅథిదిగా హాజరైన స్త్రీ శిశుసంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ హాజరై నూతన వధువరులు శాంతకుమార్ హారికలను మంత్రి ఆశీర్వదించారు. మంత్రితోపాటు ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, జడ్‌పిటీసి ప్రభావతి, కన్వినర్ బసవరాజు, పాలబండ్ల చంద్రశేకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎర్రిస్వామి, నజీర్, తిమ్మారెడ్డి, అయ్యన్న, శెట్టిగారిమంజునాథ తదితరులు నాయకులు పాల్గోన్నారు.

# రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన బండారు శ్రావణిశ్రీ

**గార్లదిన్నె, ఆగస్టు 21 ప్రభాతవార్త**




వధువరులను ఆశీర్వదిస్తున్న బండారు శ్రావణిశ్రీ

మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకుడు ఖాసీం నాయుడు కుమార్తె గౌతం సురేష్‌బాబుల రిసెప్షన్‌కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. మొదటగా ఆమెకు తెలుగు దేశం పార్టీ నాయకులు ఆమె అభిమానులు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సామల మధు, డాక్టర్ ఐరామకృష్ణ, నాగరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు, ఆమె అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణుని రథోత్సవ వేడుకలు

**అమరాపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



రథోత్సవ దృశ్యం

మండల కేంద్రంలోని అమరాపురం దక్షిణ గొల్లహట్టినందు ఆదివారం శ్రీకృష్ణ జయంతి వేడుకల్లో భాగంగా యాదవ యువక సంఘం మరియు గొల్లహట్టి పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీకృష్ణుని రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా శ్రీకృష్ణుని మూల విగ్రహాన్ని ఆలయం నుండి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రంగురంగుల పూలతో అలంకరణ చేసిన రథోత్సవంలో ప్రతిష్టాపన చేసి శ్రీకృష్ణుని నామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. ఇందులో ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాజరై విశేష పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ తో పాటు మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, తెలుగుయువత నాయకుడు శివకుమార్ యాదవ్, టిడిపి అధికార ప్రతినిధి మారుతి ప్రసాద్, టిడిపి నాయకులు నాగరాజు, సిద్ధేశ్వర, చిత్తప్ప, వెలుగుదేవరాజు, బేగార్లపల్లి రవి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చిత్రలింగేశ్వర స్వామి గంగమ్మదేవి, తదితర దేవాలయాల్లో కూడా విశేష పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని చిత్రపటాన్ని గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ గావించారు. ఇందులో ఎఎస్ఐ రామాంజినేయులు, హెడ్‌కానిస్టేబుల్ మధు, విజయ్‌కుమార్‌లు గట్టిబందోబస్తు నిర్వహించారు.

# జిల్లా కోర్టులో న్యాయవాదులకు కోవిడ్ బూస్టర్ వ్యాక్సిన్

**బళ్లారి, ఆగస్టు21, ప్రభాతవార్త ;** జిల్లా కోర్టులోని న్యాయవాదులకు జిల్లా న్యాయవాదుల సంఘం సభాభవనంలో కోవిషీల్డ్ సెకండ్ డోస్, బూస్టర్ వ్యాక్సిన్‌లు వేసే కార్యక్రమానికి జిల్లా కోర్టు 1వ అదనపు న్యాయమూర్తి డి.వినయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన జిల్లా కోర్టులో ఉన్న న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులు ఈ వ్యాక్సిన్‌లు వేసే వ్యవస్థను కల్పించినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంట్లోఉన్న కుటుంబసభ్యులందరికీ వ్యాక్సిన్లువేయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. బళ్లారి విమ్స్ వ్యాక్సిన్‌ల కేంద్రం నోడల్ అధికారులు డా.బి.రాఘవేంద్ర, అనీశ్‌ఉర్ రహమాన్‌ల బృందం ఆధ్వర్యంలో వ్యాక్సిన్‌ల కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులకు సంఘం తరపున న్యాయవాదులు అభినం దనలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎర్రిగౌడ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ఈ వ్యాక్సిన్‌ల కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, తప్పనిసరిగా రెండు వ్యాక్సిన్‌లు వేయించుకున్న న్యాయవాదులందరూ కోవిడ్ బూస్టర్‌ను వేయించుకోవాలని, అలాగే రెండో డోసు వ్యాక్సిన్ వ్యాక్సిన్ వేయించుకోనివారు కూడా ఈ సందర్భంలో ఆడోసును వేయించుకోవాలని చెప్పారు. సంఘం ఉపాధ్యక్షుడు ఎం.నాగరాజునాయక్, కార్యదర్శి రవీంద్రనాథ్, సహ కార్యదర్శి త్రివేణి, కె.ఎన్.ఈరేష్, సంఘం కార్యవర్గసభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థిణులకు కరాటే శిక్షణ

**బళ్లారి, ఆగస్టు21, ప్రభాతవార్త ;** జిల్లా వెనకబడినవర్గాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బీసీఎం హాస్టళ్లలో ఉన్న విద్యార్థిణులు మొరార్జీదేశాయ్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు 'ఓబవ్వ స్వయం ఆత్మరక్షణ కళ' అనే కార్యక్రమంకింద కరాటేశిక్షణ శిబిరంనిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, అణగారినవర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన దివంగత దేవరాజ అరసు 107వ జయంతిని పురస్కరించుకుని మూడు రోజులపాటు విద్యార్థిణులకు కరాటేలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు వెనకబడినవర్గాల సంక్షేమశాఖ అధికారి ఎస్.ఆర్.సురేష్‌బాబు తెలిపారు. గ్రామీణప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిణులకు కారటే కళలో శిక్షణ ఇస్తున్నట్లు ఆత్మరక్షణ కోసం తమను తాము రక్షించుకునేందుకు ఈ శిక్షణ వారికి కల్పిస్తున్నట్లు, కరాటేశిక్షణతో విద్యార్థిణులు శారీరకంగా, మానసికంగా సదృఢమవుతారని, ధైర్యం, ఆత్మస్థైర్యం నింపేందుకు ఇటువంటి కరాటే శిక్షణలో పాల్గొని విద్యార్థినీలందరూ మున్ముందు తోటి బాలికలకు శిక్షణ ఇవ్వవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీల కోసం ఓబవ్వ స్వయం ఆత్మరక్షణ కళ యోజనను జారీలోకి తీసుకొచ్చిందని, ఈ అవకాశాన్ని విద్యార్థినీలు సద్వినియోం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా అన్నపూర్ణేశ్వరి, విఘ్నేశ్వర, నందీశ్వర సహిత నాగదేవతల విగ్రహా ప్రతిష్ట

## - ముఖ్య అతిధిగా హాజరైన గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు శ్రీ కరిబసవరాజేంద్రస్వామి
## - శ్రీ బడే సోమేశ్వరస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, ప్రతిష్టాంగ హోమాలు



ప్రత్యేక పూజలందుకున్న శ్రీ బడే సోమేశ్వరస్వామి మూలవిరాట్



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవ రాజేంద్రమహాస్వామి









అన్నపూర్ణేశ్వరి, నందీశ్వరుడు, విఘ్నేశ్వరుడు, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించిన దృశ్యాలు

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ఉరవకొండ కొండపై వెలసిన విశిష్ట చరిత్ర కల్గిన శ్రీ బడే సోమేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్స రం శ్రావణ బహుళ దశమి ఆదివారం అన్నపూర్ణేశ్వరి, విఘ్నేశ్వర, నందీశ్వర సహిత నాగదేవతల విగ్రహా ప్రతిష్టాపనోత్సవం వేద పండితులు వేద మూర్తి, చన్నబసవ శాస్త్రి ఆధ్వర్యంలో వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈనెల 19వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా జరిగిన ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమానికి గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి ముఖ్య అతిధిగా హాజరు కాగా ఉదయం కన్యా లగ్నంలో యంత్ర ప్రతిష్ట, బింబ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమాలు, బింబములకు ప్రాణ ప్రతిష్ట, కళ్యాన్యాసము, నేత్రోన్మిలనము, కక్షజ్వాల, ధేనుదృష్టి, మూర్తి దర్శన, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు కొనసాగాయి. శ్రీ బడే సోమేశ్వర స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారితోపాటు ప్రతిష్టామూర్తులను దర్శంచుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విగ్రహా దాతలు చిలమకూరు చక్రవర్తి, కె.యం. జ్యోతిశంకర్, సుంకన్న, అంజి, కార్యనిర్వాహకులు మఠం నాగభూషణ, మాదినేని వేణుగోపాల్, పాల్తూరు శంకర్, లక్కా ఎర్రిస్వామి, బుర్రా చంద్ర, బండారు చంద్రశేఖర్, సున్నా అశోక్, పాండురంగ, బేకరి సురేష్, కె.యం.జ్యోతి, మఠం నేత్రావతి, సవిత, మఠం కౌషిక్, వనజ, మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కోసం పనిచేయాల్సిన పోలీసు యంత్రాంగం బాదించే వారి కొమ్ము కాస్తోంది

## -ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు



విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం, ఆగస్టు21 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో పోలీసులు బాదితుల కోసం పనిచేయాల్సి ఉండగా, సామాన్య ప్రజలను వేధింపుకు గురి చేసి,బాధిస్తున్న వారి కొమ్ముకాస్తు పనిచేస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రంలో వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ రాక్షసపాలన సాగిస్తోందని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు మండిపడ్డారు. అదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పలాసలో బాదితులను పరామర్శించేందుకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌ను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షనేతగా ప్రజల బాధలను, ప్రభుత్వతీరును ప్రజలకు వివరించే హక్కు ఉన్నప్పటికీ కనీసం విలేఖరుల సమావేశాన్ని కూడా నిర్వహించనీయకుండా చేస్తున్నారని అరోపించారు. ఇలాంటి ప్రభుత్వ తీరు ప్రజా స్వామ్యానికి తీవ్ర విఘాతం కల్గిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ఉన్న హక్కులను కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమని, అసలు రాష్ట్రంలో రాజా ్యంగపాలన సాగుతోందా..? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, కామక్కపల్లి నాగరాజు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి ఎరుకుల హరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన

## - అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు - ప్రజా జీవితంపై వైసీపీ ప్రభుత్వం దమనకాండ
## - నారా లోకేష్ అరెస్టును నిరసిస్తూ ధర్మవరం తేదేపా రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న తెలుగు దేశం నాయకులు



టీడీపీ నాయకులతో రాస్తారోకో నిర్వహింప జేస్తున్న పట్టణ సిఐ

**ధర్మవరం క్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాక్షసపాలన కొనసాగుతోందని ధర్మవరం నాయకులు విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో వైసీపీ నాయకుల చేతిలో బాధింపబడ్డ బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ధర్మవరం తెలుగు తమ్ముళ్లు నిరసనకు దిగారు. పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో తేదేపా నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపాలనుకోవడం, అరచేత్తో సూర్యకాంతిని అడ్డుకోవడమే అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా జీవితంపై దమనకాండ జరుగుతోందని విమర్శించారు. రానున్న ఎన్నికలోల చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగు ప్రజల ప్రజా ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది, ఆ వెంటనే ఓవర్ యాక్షన్ చేసిన ప్రతి అధికారి చట్టం ముందు దోషిగా నిలబడాల్సిందే అన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు స్పందించే అవకాశం లేకుండా చేయడం దుర్మార్గమైనచర్య అని విమర్శించారు. నారా లోకేష్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని చూస్తే ప్రతిపక్ష పార్టీ నాయకులను చూస్తే ప్రభుత్వ పెద్దల వెన్నులో ఒనుకుపుడుతోందని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. అరెస్టు చేసిన నారాలోకేష్ బాబుని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, అక్రమ అరెస్టులకు పాల్పడిన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం తేదేపా నాయకులను రాస్తారోకో నుంచి విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, మాజీ జడ్పిటిసి మేకల రామాంజినేయులు, సాకే కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.